జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 30-11-2025 పేజీలు : 7

## కేంద్రం నిధులకోసమే గ్రామపంచాయతీ ఎన్నికలు

- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం
- గ్రామాల్లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ

5



# వేడెక్కిన రాజకీయం



కరీంనగర్ బ్యూరో, నవంబరు 29 : పంచాయతీ ఎన్నికల తొలి విడతకు సంబంధించిన నామినేషన్ల గడువు శనివారం ముగిసింది. దీంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. తొలి విడతలో 122 గ్రామ పంచాయతీలు, 1,172 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించారు. సర్పంచ్ స్థానాలకు రాత్రి వరకు 773 నామినేషన్లు రాగా వార్డులకు 2,243 వచ్చాయి. ఈనెల 30వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలను అధికారులు వెల్లడిస్తారు. డిసెంబరు 1వ తేదీన అప్పీళ్ల స్వీకరణ, డిసెంబరు 2వ తేదీన అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. డిసెంబరు 3వ తేదీన నామినేషన్ల ఉప సంహరణ, అదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల ప్రకటన, డిసెంబరు 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుంది. జిల్లాలోని పలు మండలాల్లో నామినేషన్ల ప్రక్రియ రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. పలు గ్రామాల్లో పోటీ చేయడానికి పదుల సంఖ్యలో అభ్యర్థులుండడంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ రాత్రి వరకు జరిగింది. సాయంత్ర 5 గంటల వరకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ల దాఖలు అనుమతిచ్చారు.

**ప్రచార వ్యూహాల్లో అభ్యర్థులు,**

**మందు, డబ్బు పంపిణీపై నిమగ్నమైన ప్రధాన పోటీలు**

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**స్థానిక సమస్యల పరిష్కారం దిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

4

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం అందరికి గర్వకారణమన్నారు.







## సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి

7

## ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించినా

### జిల్లా ఎన్నికల అధికారి

**కొనరావుపేట:నవంబర్.29(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండల కేంద్రం లో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఏన్నికల కేంద్రంలోకి నామినేషన్ వేసే అభ్యర్థి బలపరిచే వారు కాకుండా వేరే ఎవరిని



నామినేషన్ సెంటర్లకు అనుమతించవద్దని ఎన్నికల నియమావళిని పాటించాలని అధికారులను ఆదేశించారు ఆయన వెంట ఎంపీడీవో స్మిగ్ధా రెడ్డి ఆర్వోలు వివిధ అధికారులు వున్నారు.

## రాచర్ల బొప్పాపూర్ లో పి ఎం సి స్కూల్ గేమ్స్

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్ లో పీఎం శ్రీ స్కూల్ గేమ్స్ నిర్వహించినట్లు గేమ్స్ నిర్వాహక అధ్యక్షురాలు ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి తెలిపారు




.పి ఎం శ్రీ స్కూల్లో సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా ఈ పోటీల నిర్వహించినట్లు కబడ్డీ, కోకో, వాలీబాల్ ,అథ్లెటిక్స్ ,రన్నింగ్ ,షాట్, నిర్వహించి అందులో ప్రావీణ్యులను డిస్టిక్ లెవెల్ పి ఎం సి స్కూల్ లో డిసెంబర్ 3 నిర్వహించే పోటీలకు పంపిస్తామని గేమ్స్ కన్వీనర్ ఫిజికల్ డైరెక్టర్ అక్బర్ తెలిపారు. పోటీలో గెలిచిన వారికి మెమొంటో ప్రశంస పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుమాలతి ,సదానందం ,కిష్టారెడ్డి ,రామ్మోనోహర్ ,బాలయ్య, భాస్కర్, రవీందర్, భరత్ ఉపాధ్యాయుని లు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూజేఐ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక




**ముస్తాబాద్, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో డబ్ల్యూజేఐ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లింగంపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి సంతోష్, కోశాధికారిగా దొంతుల దినేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు లింగంపల్లి రాజేష్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. క్లబ్ సభ్యులు ప్రభుత్వం ద్వారా పొందే అన్ని ప్రయోజనాలు అందుకునేలా కట్టుబడి పనిచేస్తానని చెప్పారు.క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అబ్రమేని దేవేందర్, కర్ణాల శ్రీశైలం, ఏర్పుల రాజు, తుపాకుల సంతోష్, దబ్బెడ రమేష్, జంగా బాలకిషన్, దుబ్బాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేటలో ఏకగ్రీవానికి అనుకూలంగా నామినేషన్లు

**చొప్పదండి, నవంబర్ 29(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు పదవులకు కేవలం ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ వేశారు. ఏకగ్రీవానికి అనుకూలంగా గ్రామస్తుల నిర్ణయం మేరకు సర్పంచ్ పదవికి వడ్లకొండ తిరుమల మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. వార్డు సభ్యులకు శశిధర్, పద్మ, తార, నరసయ్య, రేణుక, ప్రవీణ్ రెడ్డి, గంగరాజు, శిరీష మాత్రమే



నామినేషన్లు దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధికి ఏకగ్రీవ నిర్ణయం తీసుకొని నామినేషన్లు దాఖలు చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు లాంఛనంగా ప్రకటించడమే మిగిలి ఉంది.

## అచీవర్స్ హైస్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**కరీంనగర్ టౌన్ నవంబర్ 29( ప్రజా జ్యోతి):** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 %ూా% మరియు అచీవర్స్ స్కూల్ వాసుదేవ హాస్పిటల్ మరియు సిద్ధి ఐ కేర్ సంయుక్తంగా స్థానిక అచీవర్ స్కూల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరము ఈరోజు ప్రారంభించబడింది. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మరియు వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులలో కంటిలోపము సర్వసాధారణము అయిందని విటమిన్ ఏ మరియు పోషకాహారం లోపించడం వల్ల కంటి చూపు తగ్గిపోతుందని తెలిపారు. అందువల్ల విద్యార్థులందరూ తప్పనిసరిగా తాజా ఆకుకూరలు మరియు మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.పూర్వపు రోజుల్లో విద్యార్థులు టీవీ దగ్గరగా కూర్చుని చూస్తుంటే అతనికి కంటి చూపు లోపం ఉందని గుర్తించేవారని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే విద్యార్థులు బ్లాక్ బోర్డ్ పైన రాసిన సమాచారాన్ని విద్యార్థులు బోర్డుపై చూసి రాస్తున్నాడా లేదా పక్క విద్యార్థి పుస్తకం చూసి రాస్తున్నాడా అనేది గమనించాలని ఒకవేళ పక్క విద్యార్థి పుస్తకంలో చూసి నోట్స్ రాస్తున్నాడు అంటే అతనికి దృష్టిలోపం వచ్చిందని నిర్ధారించి ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపాలని కోరారు. దీనికి ముఖ్య కారణం మొబైల్ ఫోన్ల వాడకం ఎంత ఎక్కువగా ఉంటే అంత త్వరగా విద్యార్థి కంటి లోపానికి గురి అవుతున్నాడని



తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరము ఈరోజు మరియు రేపు కూడా కొనసాగుతుందని అచీవర్స్ పాఠశాలలోని సుమారు 1000 మంది విద్యార్థులకు ఈ ఉచిత పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్, అచీవర్స్ స్కూల్ ప్రిన్సిపల్ చెరిమల వెంకటేశ్వర్లు, డాక్టర్ వై. జ్యోతి ఆప్తాల్మాలజిస్ట్ సిద్ధి ఐ కేర్, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ జిల్లా లీడర్స్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, సుధాకర్, పండుగ నాగరాజు, అడ్వకేట్ సుద్ధపల్లి ప్రసాద్, నాజియా, రేణుక, అలయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను నిండ ముంచిన కాంగ్రెస్ పార్టీ. జాగృతికి రోజు రోజుకు పెరుగు తున్న ఆదరణ

### తెలంగాణ జాగృతిజిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 29( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బిసిలకు నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని ఈ నయవంచన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరుగుతున్న స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్పాలని తెలంగాణ జాగృతిజిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నగరంలోని జిల్లా కార్యలయంలో జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ఆద్వర్యంలో సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బసవేణి రాజేందర్, జంగా సాగర్ పిట్టల వెంకటేష్, బోండ్ల అజయ్, బోయిని దిలీప్, అరిగే ప్రేమ్ సాగర్, కుంభం శివ తదితరులు జాగృతిలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ జాగృతి బలోపేతంలో భాగంగా ప్రజా సమస్యలపై జాగృతి అధ్యక్షురాలు కవితక్క నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని కరీంనగర్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా జాగృతిలో చేరటానికి ముందుకు



వస్తున్నారని అన్నారు.బిసిల హక్కుల సాధన కోసం కవితక్క పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులుపాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ఘనంగా దీక్ష దివాస్

**వేములవాడ నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ 2009 నవంబర్ 29న ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ వచ్చుడో సచ్చుడో అన్న నినాదంతో ముందుకు వెళ్లి రాష్ట్రాన్ని తీసుకువచ్చారు ఆనాటి గుర్తులను ఈరోజు దీక్ష దివాస్ కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ తల్లికి అమరవీరుల స్థూపం వద్ద వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రం రావడానికి తమ ప్రాణ త్యాగాలను అర్పించిన పరులకు నివాళులర్పించి జై తెలంగాణ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రవి గార్లు పట్టణ కార్యదర్శి



కందుల (కాంతి కుమార్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు శీకాంత్‌గౌడ్ రామరావు సదానందం వెంకన్న కొండ కనుకయ్య నీలం శెఖర్ కమలాకర్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి మల్లెశం మైనార్టీ నాయకులు పాషా బాబా యూత్ వింగ్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

## స్థానిక సమస్యల పరిష్కారం దిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం అందరికి గర్వకారణమన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి,జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు - అధ్యక్షుడిగా లింగంపల్లి రాజేష్ ఎన్నిక



**ముస్తాబాద్,నవంబర్ 29( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఈ ఎన్నికల్లో లింగంపెల్లి రాజేష్ అధ్యక్షుడిగా (ప్రజాపక్షం), కొల్లూరి సంతోష్ (ఇంక్విలాబ్ టీవీ) ప్రధాన కార్యదర్శిగా, దొంతుల దినేష్ (సూర్య) కోశాధికారిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లింగంపెల్లి రాజేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తుందని, ఈ బాధ్యతలకు తగిన న్యాయం చేస్తానని అన్నారు. క్లబ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం అందించే ఆరోగ్య భద్రతా కార్డులు, జర్నలిస్టుల ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలు ప్రతి పాత్రికేయుడికి చేరేలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.తమతో పాటు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లమేని దేవేందర్ (6), కర్నాల శ్రీశైలం (వట్టం), దుబ్బాక శ్రీనివాస్ (మెట్రో ఈవినింగ్స్), ఏర్పుల రాజు (ప్రజాజ్యోతి), తుపాకుల సంతోష్ (వార్త), జంగ బాలకిషన్ (24 న్యూస్), దబ్బెడ రమేష్ (మన ప్రగతి) తదితరులు పాల్గొన్నారు.

# సంకపల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన బుర్ర శేఖర్ గౌడ్



**వేములవాడ నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా (బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు ) శ్రీ బుర్ర శేఖర్ గౌడ్ శనివారం నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో జిల్లా భాజపా అధ్యక్షులురెడ్డబోయిన గోపి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటేశ్వరరావు బీజేవైఎం రాష్ట్ర నాయకులు జింక అనిల్ బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ పోచంపల్లి భాను మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో చిన్నారులకు పలకల పంపిణీ

**కొనరావుపేట:నవంబర్.29(ప్రజా జ్యోతి):**కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో నీ అంగన్వాడీ కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగల శ్రీనివాస్ అన్న కూతురు వంగల అయోధ్య పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు మూడు వేల రూపాయల విలువగల పలుకలను చిన్నారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తీగల అంజలి ఆయమ్మ తదితరులు ఉన్నారు.



# జిల్లా సైన్స్ ఫెయిర్ ఉత్సవాలలో బొప్పాపూర్ విద్యార్థికి ఉత్తమ ప్రాజెక్టుగా ఎన్నిక

**ఎల్లారెడ్డి పేట నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ పాఠశాల కు చెందిన విద్యార్థులు శ్రావణ్ తేజ ,ఆర్యన్ , మనోహరం అభిజ్ఞ కర్షణ్ జిల్లా సైన్స్ ఫెయిర్ ఉత్సవాలలో అత్యుత్తమ ప్రాజెక్టుగా సేవ్ వాటర్ మరియు "వరి మొలక మందే" కట్టిన దాన్ని సునాయసంగా విప్పే విధానాన్ని యంత్రం ద్వారా విప్పే వ్యవసాయ రైతులకు ఉపయోగపడుతుందని ఉత్తమ ప్రాజెక్టుగా తయారుచేసిన నిర్వహించి అందుకు ప్రశంసా పత్రం అందజేశారు .వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధుమాలతి, కిష్టారెడ్డి, సదానంద, రవీందర్ ,రమేష్ ,భాస్కర్, భరత్ రామ్మోహన్, బాలయ్య పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల లో అల్మాస్పూర్ పాఠశాల విద్యార్థిని కి ప్రథమ బహుమతి

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 29 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ అల్మాస్పూర్ పాఠశాల కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సోనవేణి సాక్షరకు జూనియర్ విభాగంలో ఆరోగ్యం మరియు పరిశుభ్రత నేచురల్ డిష్ వాష్ బార్ అనే ప్రాజెక్టుపై ఉత్తమ ప్రదర్శన కనిపించినందుకు ప్రథమ స్థానం లభించింది. జిల్లా అధికారుల చేతుల మీదుగా మెమొంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుబేర స్వామి ప్రదర్శనకు ఎన్నికయిందని తెలిపారు ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, దేవేందర్, మల్లికార్జున్, లక్ష్మణ్ ,మల్లారెడ్డి, సంపూర్ణ భవాని, భాస్కర్ ,దివ్య తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థులు సాక్షరకు అభినందనలు తెలియజేశారు.



# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశము

**సిరిసిల్ల టౌన్ నవంబర్ 29(ప్రజాజ్యోతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టీఆర్టీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఎన్నికలు శనివారం గౌడ సంఘ భవనం వేములవాడ లో నిర్వహించబడుతుందని జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లోని టీచర్స్ అందరూ హాజరు కావాలని కోరారు. సమావేశం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని, విద్యా రంగ, ఉపాధ్యాయ వివిధ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారని అన్నారు. అనంతరం రాష్ట్ర సంఘ ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడు అంజిరెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రాష్ట్ర కౌన్సిలర్లు అందరూ విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.



## ఘనంగా సీవిఎం హాస్పిటల్ ఆరవ వార్షికోత్సవం

**-బిపి, షుగర్ పేషెంట్లకు ఉచిత పరీక్షలు**




**కరీంనగర్ క్రైం,నవంబర్ 29,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లో సేవలందిస్తున్న సివిఎం హాస్పిటల్ తన ఆరవ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్పిటల్ నిర్వహణ ప్రత్యేకంగా బిపి, షుగర్ పేషెంట్లకు ఉచిత వైద్య పరీక్షలను ఏర్పాటు చేసింది.ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.హాస్పిటల్ వైద్యులు పేషెంట్లకు పరీక్షలతో పాటు అవసరమైన వైద్య సూచనలు అందించారు.ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హాస్పిటల్ చైర్మన్ చాట్ల శ్రీధర్ తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా సేవలను విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఆరేళ్ల ప్రయాణంలో హాస్పిటల్ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిందని భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సేవలను ప్రత్యేకంగా సన్మానించారు.వార్షికోత్సవ వేడుకలు కేక్ కట్టింగ్‌తో సందడి రేపాయి.

## జీవో 46 పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



**కరీంనగర్ టౌన్, నవంబర్ 29( ప్రజాజ్యోతి):**
బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు . 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు, వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ,తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులకోసమే గ్రామపంచాయతీ ఎన్నికలు

- మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం
- గ్రామాల్లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
-అభివృద్ధి,సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలి
-మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ



**చిగురుమామిడి నవంబర్ 29(ప్రజా జ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ జిల్లా మాజీఅధ్యక్షులు బాస సత్యనారాయణ,కోమటిరెడ్డిరాంగోపాల్‌రెడ్డిలుతెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ అధ్యక్షతన శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని చెప్పారు.ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది..? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు.కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని,గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్,తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు,వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు,హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారనితెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు.టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలిపారు.పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు.ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేలకు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు.అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,మాజీమండల అధ్యక్షులు అచ్చ రవీందర్,బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య గౌడ్,మాజీఉప సర్పంచ్ బుద్దర్తి మహేందర్ పటేల్,పన్యాల శ్రీధర్ రెడ్డి,కంది శంకర్ పటేల్,గందే చిరంజీవి,నక్క రాజేందర్, శ్యమకురా మోహన్ రెడ్డి,శమకూర మోహన్ రెడ్డి,దొంత కర్నకర్,కళవాల సంపత్ రెడ్డి, సిద్దెంకి అనిల్,పైసా అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం




**కరీంనగర్ క్రైం,నవంబర్ 29,ప్రజాజ్యోతి:**
?కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కరీంనగర్ కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు,ఆర్.ఎస్సై కాంతయ్య ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ?ఎస్సై అజ్మత్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు.?కరీంనగర్ అడిషనల్ డీసీపీ భీంరావు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) శ్రీ మేడ కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై శ్రీ మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి**

**- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**కోరుట్ల నవంబర్ 29 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ముగింపు సందర్భంగా కోరుట్ల మండలం యూసుఫ్ నగర్, గ్రామం మరియు మెట్ పెల్లి మండలంలోని మేడిపెల్లి, బండలింగాపూర్ మరియు వెల్లుల్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. - **క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్:** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి..అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. - **మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలి:** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహారణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-అభివృద్దే బిజెపి ఎజెండా**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్**



**మానకొండూర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అభివృద్దే బిజెపి పార్టీ ఎజెండా అని మానకొండూర్ మండల ఇంచార్జ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అభివృద్ధి పనుల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ చారి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి శ్రీనివాస్, జిల్లా నాయకులు సిరిసిల్ల చంద్రయ్య, మండల నాయకులు సోన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, కత్తి ప్రభాకర్ గౌడ్, ఉషాకోయిల రమేష్, నందగిరి బలరాం, రావుల తిరుపతి, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మార్క సుమతి, గాడిచర్ల భూమయ్య, కోల శ్రీనివాస్, కొండ్ర సురేష్, దొంగల శ్రీధర్, ఆకుల నాగరాజు, తాడూరి కిరణ్ రెడ్డి, మర్రి అంజి, మారం సంపత్, పూసాల సాయికుమార్, అడెపు విజయ్, ఆవుదరి విజయ, ఆడెపు రజిత, గంగదేవి శ్రీనివాస్, ముత్యం వినయ్, మందల రాజిరెడ్డి, సింగారపు కుమారస్వామి, ఆరెపల్లి క్రాంతి, ఉప్పు సాయినితీష్, గుండేటి లక్ష్మీనారాయణ, కొత్తకొండ సాయి, నెల్లి రాజు, మట్టపల్లి శంకర్, ఆకుల నాగరాజు, యుగేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు



**జమ్మికుంట, నవంబర్29( ప్రజాజ్యోతి ):** తెలంగాణలో అమలవుతున్న ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ఇల్లందకుంట మండలం సీతంపేటలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.. సీతంపేట కు చెందిన బోయిని హరీష్ మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయమైన సమాచారం మేరకు శనివారం సాయంత్రం పోలీస్ సిబ్బందితో ఇంటివద్ద రైడింగ్ చేయగా మద్యంతో పట్టుబడినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మద్యం అమ్మిన రవాణా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోరుట్లలో పరిశుభ్రత,పచ్చదనం కార్యక్రమం



**కోరుట్ల నవంబర్ 29 ప్రజాజ్యోతి:** కోరుట్ల మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మూడో వార్డు మాదాపూర్ కాలనీలో శనివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని మురికికాలువలను శుభ్రపరుస్తూ, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించి, కాలువల ప్రక్కన పెరిగిన పనికిరాని పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ మున్సిపల్ సిబ్బంది చేసిన సేవలను అభినందించారు. కాలనీలో ప్రతి రోడ్డును శుభ్రపరిచిన అధికారులు, సానిటేషన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల నుంచి వెలువడే చెత్తను క్రమం తప్పకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని, చెత్తను బయట పడవేయకూడదని సూచించారు. పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ యాదవ్, మున్సిపల్ సానిటరీ జవాన్ రమేష్, వార్డు సభ్యులు అఫ్జల్, ఎర్రన్నతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

**కథలాపూర్, నవంబర్ 29(ప్రజాజ్యోతి):**

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి దశకు సంబంధించి నామినేషన్ల గడువు శనివారం సాయంత్రం ముగిసింది. మొదటి విడతలో కథలాపూర్ మండల వ్యాప్తంగా 19 గ్రామపంచాయతీలు, 188 వార్డుల్లో నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపిడిఓ శంకర్ తెలిపారు. కాగా రాజారాం తండా వార్డులో లకవత్ పద్మ, తాండ్రియాల 8వ వార్డులో మంచాల మమత ఎకగ్రీవమ్మైనట్లు వెల్లడించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తామన్నారు. సోమవారం అప్పీళ్ల స్వీకరణ, డిసెంబరు 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని డిసెంబరు 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుందని అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు, గుర్తులు వెల్లడిస్తామన్నారు. డిసెంబర్ 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచి ఎన్నిక ఉంటుందని ఎంపిడిఓ శంకర్ తెలిపారు.

## ఇల్లందకుంట మండలంలో నామినేషన్ కేంద్రాల కేటాయింపు

**-ఎంపీడీఓ రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, నవంబర్29( ప్రజాజ్యోతి ):**

ఇల్లందుకుంట మండలంలో సర్పంచ్ వార్డ్ సభ్యుల నామినేషన్లు డిసెంబర్3 నుండి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించబడునని ఇల్లందకుంట ఎంపీడీఓ రాజేశ్వర్ రావు తెలిపారు. నామినేషన్లు స్వీకరించబడు కేంద్రాలు: ఇల్లంతకుంట క్లస్టర్ లో ఇల్లందకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, సిరిసేడు క్లస్టర్ లో సిరిసేడు, పాతర్లపల్లి, భోగంపాడు,మర్రివానిపల్లి,మల్యాలక్లస్టర్‌లోమల్యాల,లక్ష్మాజిపల్లి,వాగొడ్డ రామన్నపల్లి, టేకుర్తి క్లస్టర్ లో టేకుర్తి,సీతంపేట,గడ్డివానిపల్లి,చిన్న కోమటిపల్లి,రాచపల్లి క్లస్టర్ లోరాచపల్లి,మల్లన్న పల్లి, బూజునూర్, వంతడుపుల గ్రామాల నామినేషన్లు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు.

# నామినేషన్లకు వేళాయే

## - డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణ

## -ఎన్నికల ఖర్చుపై ఫోకస్

**కొడిమ్యాల,నవంబర్ 29,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ పోరు నేటి నుంచి మొదలు కానుంది.పోటీ చేసే అభ్యర్థుల నుంచి వార్డు,సర్పంచ్ పదవులకు నామినేషన్లను స్వీకరించనున్నారు.ఈ ఎన్నికల కోసం యుద్ధప్రాతిపదికన గ్రామపంచాయతీల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు.రెండో విడత నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులను నియమించారు.షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్లు స్వీకరించి ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు మోడల్ కోడ్ అమలు చేయడంతో పాటు నామినేషన్లు స్వీకరించే కేంద్రాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.**డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణః**కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు రెండోవిడత గ్రామాల్లో నోటిఫికేషన్ ను రిటర్నింగ్ అధికారులు జారీ చేస్తారు.పోటీ చేసే అభ్యర్థుల నుంచి వార్డులు, సర్పంచ్ పదవుల కోసం డిసెంబర్ 2 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.నామినేషన్లు డిసెంబర్ 3న పరిశీలించి సమస్యలపై డిసెంబర్ 4న అప్పీల్ చేసుకునే అవకాశాన్ని ఇస్తారు.డిసెంబర్ 5న అప్పీల్ పై నిర్ణయం తీసుకుంటారు.నామినేషన్ల ఉపసంహరణ కోసం డిసెంబర్ 6 వరకు గడువు ఇచ్చారు.డిసెంబర్ 6న మధ్యాహ్నం 3గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.ప్రచారం ముగిసిన తర్వాత రెండో విడత ఎన్నికలను డిసెంబర్ 14న పోలింగ్ ఉదయం7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను అదే రోజు ప్రకటిస్తారు.ఎంపికైన వార్డు సభ్యులు,సర్పంచులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు.ఈ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.పోలింగ్ సిబ్బంది నియామకం చేపట్టారు.సమస్యాత్మక ప్రాంతాలను పోలీసులు గుర్తించారు.పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నారు.నామినేషన్లు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనుండడంతో బందోబస్తు ఏర్పాటు చేశారు. **ఎన్నికల ఖర్చుపై ఫోకస్ః**ఈ ఎన్నికల్లో పోటీపడే వారికి కీలక నిబంధనలను ఎన్నికల కమిషన్ ప్రకటించింది.మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పోటీచేసే అభ్యర్థులు వార్డుకు 50వేలు,సర్పంచ్ అయితే రూ.2.5లక్షల వరకు ఖర్చు పెట్టుకునే అవకాశం కల్పించింది.చిన్న గ్రామ పంచాయతీలు 5వేల ఓటర్ల కన్నా తక్కువగా ఉన్న పంచాయతీలో వార్డులకు అభ్యర్థులు రూ.30వేలు,సర్పంచ్ కు రూ. లక్షన్నర వరకు అవకాశాన్ని కల్పించింది.సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేశారు.

# రైతులు అప్రమత్తంగా ఉండండి

## జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో తహశీల్దార్ సూచనలు




**ఖానాపూర్/నవంబర్ 30(ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేడు, రేపు అధిక వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తహశీల్దార్ రమేష్ రైతులకు పలు సూచన చేశారు. మండలంలో వరి కోతలు మొదలైనందున వర్షాలతో ధాన్యం రాశులు, ఇతర పంటలు తడవకుండా రాశులపై కప్పుకునేందుకు టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ పొలాల వద్ద ఉన్న రైతులు పిడుగుపాటు మొదలగు ప్రకృతి వైపరీత్యాలకు గురవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



**కరీంనగర్ కలెక్టరేట్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి):** వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ప్రిన్సిపల్ ఛాంబర్ ముందుంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. డిప్లమా విద్యార్థులపై ఫీజులు కట్టాలని కాలేజీ యాజమాన్యం ఒత్తిడి తీసుకువస్తుండటంతో, సోమవారం నుండి పరీక్షలు ప్రారంభం కానున్న సమయంలో హాల్‌టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం యాజమాన్యం చర్చలకు దిగడంతో, ఎస్ఎఫ్ఐ పోరాటం ఫలించి అన్ని డిప్లమా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయాలని అంగీకరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు దీనిని స్వాగతించారు.

# కోరుట్ల ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. జైపాల్ రెడ్డి

**కోరుట్ల,నవంబర్ 29 ప్రజాజ్యోతిః** జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓగా ఇటీవల పదోన్నతి పొందిన డా. జైపాల్ రెడ్డి శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ని కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ డా. జైపాల్ రెడ్డి ని అభినందిస్తూ భవిష్యత్తులో ప్రజా ఆరోగ్య రంగంలో మరింత సమర్థంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అభివృద్ధి కోసం అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు.

# సిఐటియు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

## గీట్ల ముకుంద రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి




**కరీంనగర్ కలెక్టరేట్ నవంబర్ 29 ప్రజా జ్యోతిః** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర 5వ జిల్లా మహాసభలు 2025 డిసెంబర్ 7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న మహాసభల విజయవంతం చేయాలని జిల్లాలోని ఉద్యోగ, కార్మిక వర్గాన్ని కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి వి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత , సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు , పాలడుగు భాస్కర్ , తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తోంది. కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. నయా ఉదారవాద మరియు మత విధానాలు దూకుడుగా అమలు చేయబడుతున్న ఈ కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యపరిచి మరిన్ని పోరాటాలకి పదును పెట్టడానికి తగిన వేదిక రాష్ట్ర 5వ మహాసభలు కాబోతున్నాయన్నారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల కారణంగా, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చిందన్నారు. దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సన్నద్ధం చేయాల్సి ఉన్నది. సోషలిజం–ప్రజాస్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, జిల్లా కోశాధికారి జి రాజేశం పాల్గొన్నారు.

# “గురీజాల గ్రామ అభివృద్ధికి కృషిచేసిన బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేయాలి”

## మండల పార్టీ ఇన్చార్జి నామాల సత్యనారాయణ

**నర్సంపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట మండలంలోని గురీజాల గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింహం అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మండల పార్టీ ఇంచార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ గురీజాల

గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సిసి రోడ్లు వేయించారని రైతు భవనం కట్టించారని అదేవిధంగా గురీజాల గ్రామానికి డబుల్ రోడ్డు మంజూరు చేయించారని అదేవిధంగా స్కూల్ కు అదనపు గదులు మంజూరు చేయించి నిర్మాణాలు కూడా చేయించారని గ్రామంలో ఎవరైన ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు ఇప్పించారని గతంలో తుఫాను వస్తే గ్రామంలోని రైతులకు పార్టీలకు అతీతంగా చాలామందికి నష్టపరిహారం కింద చెక్కులు ఇప్పించారని ఇలా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేపించారని అభివృద్ధిని కోరుకునే మన నర్సంపేట నియోజకవర్గ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడం కోసం టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గురీజాలలోగెలిపించాలనిఆయనకోరారు. ఈకార్యక్రమంలోమాజీ వజాప్రతినిధులు,మండలనాయకులు,గ్రామపార్టీ నాయకులు,సానుభూతిపరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.